కథ

# అగుపడని వారిధి

## సంబూరి పరిపూర్ణ

శారదమ్మ - సుందర్రావు దంపతులు మూడేళ్ళ కిందటే రిటైరయ్యారు. ఈమధ్యనే షష్టిపూర్తి కూడా చేసుకుని డెబ్బయ్యోపడిలోకి అడుగుపెట్టారు. అందరు ఉద్యోగుల్లానే అటు ఆఫీసు రాజకీయాల్నీ, ఇటు సంసార సమస్యల్నీ సమర్థంగా ఎదుర్కొని నలుగుర్లో పేరు తెచ్చుకు నిలబడ్డారు. చెప్పుకోదగ్గ మరో విశేషమేమిటంటే బిడ్డలైదుగుర్నీ అతి శ్రద్ధగా చదివించి వున్నత స్థితికి తేవడం.

పెద్దకొడుకు ఇంజనీరై, ఎయిర్ ఫోర్సులో మంచి హోదాలో వున్నాడు. రెండో కొడుకు అగ్రికల్చరల్ ఎం.ఎస్సీ చేసి జిల్లా స్థాయి డిప్యూటీ డైరెక్టరయ్యాడు. మూడోవాడూ, కడసారవు వాడూ అయిన చిన్న కొడుకు మెడిసిన్ ఆఖరి సంవత్సరంలో వున్నాడు.

మగపిల్లల మధ్యలో కలిగిన ఇద్దరాడపిల్లలు గ్రాడ్యుయేట్లయిన వెంటనే మంచి సంబంధాలు కలిసొచ్చేసరికి పై చదువుల గురించిన ఆలోచనలకు స్వస్తి చెప్పి, పెళ్ళిళ్ళు జరిపించేసి నిశ్చింతపడ్డారు తల్లిదండ్రులు. మంచి చదువులూ, హోదాలూ వున్న మగపిల్లలిద్దర్నీ ఆడపిల్లల తండ్రులు ఆత్రంగా ఎగరేసుకుపోవడంతో మంచి చదువులూ, అంతస్థులూ గల అమ్మాయిలే భార్యలయ్యారు.

పెళ్ళిళ్ళవ్వగానే భార్యలతో తమ తమ ఉద్యోగ స్థలాలకు ఎగిరిపోయారు మగపిల్లలు. ఇద్దరు అల్లుళ్ళ ఉద్యోగాలూ ఇదే నగరంలో అవ్వడం వల్ల ఆడపిల్లలు సమీపంలోని వేరే కాలనీల్లో. కాపురాలుంటున్నారు.

శారదమ్మ మొదట్నించీ ఎంతో దూర దృష్టిగల మనిషి. అంతమంది పిల్లలున్న సంసారంలో కూడా ఎలాగో ఒకలాగ కష్టపడి నెలనెలా కొంత సొమ్ము పొదుపు చేసతూ వుండేది. దాన్ని రకరకాల డిపాజిట్లలో మదుపు పెట్టి పెంచుతూ వుండేది. దంపతులిద్దరూ ఇరవై ఏళ్ళ సర్వీసు పూర్తి చేసేసరికల్లా సకల సౌకర్యాలతో సొంత ఇల్లు ఏర్పడడానికి పూర్తిగా ఆమె కృషీ, పట్టుదలలే కారణమనక తప్పదు.

రిటైరయ్యాక ఇద్దరికీ వచ్చిన బెనిఫిట్సుతో మళ్ళీ మరో ఇంటిని చక్కని ప్లానుతో కట్టించుకున్నారు. ఈ ఇల్లు మొదటిదానికన్నా అందంలోనూ ఆధునికతలోను మిన్న. ఇంటి ముంగిట్లోని విశాల ఆవరణలో అందాల పూదోటను పెంచారు. చుట్టూ వేసిన రకరకాల ఫలవృయాలు స్వచ్ఛమైన గాలుల్ని, సదా చల్లగా, హాయిగా అందిస్తుంటాయి. తెల్లవారేటప్పటికి కొత్త కొత్త పూలనలంకరించుకున్న మొక్కలు పకపక నవ్వుతూ స్వాగతం పలుకుతుంటాయి. ఇంత హాయైన గృహవాతావరణం అరుదుగా లభిస్తుందంటారందరూ!

ఉద్యోగాలన్నాక పరాయి ప్రదేశాల్లో, కిరాయి ఇళ్ళల్లో ఇబ్బంది పడుతూ అసంతృప్తిగా కాలం గడపక తప్పకపోయినా, కనీసం రిటైర్మెంటు తరువాతనైనా సొంత ఇంట్లో కాస్త సౌకర్యంగా బ్రతగ్గలిగితే అదో పెద్ద తృప్తి! మనసుకు నిశ్చింత. ఈ దృష్ట్యా ఒకటికి రెండు సొంత ఇళ్ళున్న శారదా-సుందర్రావులు అదృష్టవంతులే మరి! పైగా రూపాయి కోసం ఎవరిమీదా ఆధారపడాల్సిన పని లేదు. అంచేతనే ఇరుగు-పొరుగువారి చేత 'పుణ్యదంపతులూ', 'కడుపు చల్లని వాళ్ళూ' అనే ప్రశంసల్నీ తరచుగా పొందగలుగుతున్నారిద్దరూ.

నలభై ఏళ్ళ సహజీవనంలో ఇద్దరి మధ్యా కలతలూ, కల్లోలాలూ అనేక మార్లు వచ్చి వుండడం సహజమే. కానీ ప్రస్తుతం ఇద్దరిదీ పరిపక్వ దశ! స్పర్థలకూ, సంఘర్షణలకూ ఆస్కారం లేకుండా గత జీవిత మధురానుభూతుల్ని నెమరువేసుకుంటూ, ఒకరికొకరై బ్రతికే సావకాశం ఇవ్వదున్నంతగా మరేవ్వదూ వుండదు.

*** *** ***

మన దేశపు మగవాళ్ళంత మంచివాళ్ళు మరే దేశంలోనూ వుండరేమో! తమ భార్యలు మామూలు గృహిణులే అవనీ! తమతోపాటు ఉద్యోగాలు చేసేవారే అవనీ! ఎలా ఏ పరిస్థితిలో వున్నా గృహాధిపత్యం మొత్తం వాళ్ళకే అప్పగిస్తారు తప్ప తామే తీసుకుందామని ఎన్నడూ ఆశించరు. ఇంటినీ, ముఖ్యంగా వంటింటి సామ్రాజ్యాన్ని ఆడవాళ్ళకప్పగించి, తాము నిమిత్తమాత్రులమైనట్టు బయటికి తప్పకుని, ఆలోకంలో నిశ్చింతగా, సరదాగా గడిపి, బుద్ధి పుట్టినప్పుడెప్పుడో తిరిగి గూటికి చేరుతుంటారు.

ఉద్యోగ కాలపరిమితి పూర్తవ్వగానే మగవారే గానీ, ఆడవారే గానీ రిటైరవ్వటం నిజమే. అయితే ఆడ ఉద్యోగుల విషయంలో అది అర్ధ సత్యమే. రిటైరైన మగాళ్ళు ఏ పనీ లేక, ఏమీ తోచక ఒడ్డున పడ్డ చేపల్లా కొట్టుకోవటం ఎంత నిజమో, రిటైరైన ఆడవాళ్ళు పూర్వంకన్నా పదింతల చాకిరితో సతమతమవ్వడం అంతే నిజం. ఆఫీసు ఉద్యోగం దయతో వీళ్ళని వదిలివేసినా, గృహోద్యోగం మాత్రం చివరివరకూ పట్టుకువదలదే! సెలవులా! లీవులా! ఎరౌండ్ ది క్లాక్ డ్యూటీ!

రిటైర్డ్ భర్త గుళ్ళో దేవుడూ, రిటైరైన ఆయన భార్య పూజారిణీ! ఆ దేవుడి సేవలతో పాటు, అతిథి అభ్యాగతుల సేవా సత్కారాలూ, పుట్టిళ్ళకొచ్చి వెళ్ళే కూతుళ్ళ, అల్లుళ్ళ మర్యాద మన్ననలూ...అన్నీ ఆమె చేతులమీదుగానే జరగాలయ్యె! ఇంటి ఇల్లాలుది మామూలు స్థానమా! గొప్ప ప్రముఖమైనదయ్యె!

రిటైరైన శారదమ్మకు ఇలాంటి రకరకాల బాధ్యతలు చుట్టుకోవడంతో తట్టుకోలేకపోతోంది. అనుక్షణం ఏదో ఒక పని. అలసట, నీరసం. ఉద్యోగంలో వున్నప్పుడే బాగుంది పరిస్థితి.

ఆది నుంచి సుందర్రావు తామరాకు మీది నీటి బొట్టే. ఆయనది సొంత ప్రాణం. సొంత జీవితం. దాన్నించి సాధ్యమైనంత ఎక్కువ సుఖాన్ని పిండుకోగలిగాడు. ప్రతి రోజూ ఆఫీసవ్వగానే మిత్రుల మధ్యలో వాలేవాడు. వాళ్ళతో కలసి క్లబ్బుల్లో, మందు పార్టీల్లో మునిగి తేలి ఏ నడిరేయికో స్పృహలేని స్థితిలో ఇంటికి చేరేవాడు.

రిటైరైనంతమాత్రాన మూడున్నర దశాబ్దాల అలవాట్ల నుంచి ఎలా బయటపడగలదు? పగలు ఎలాగో గడుస్తుంది? రాత్రవుతుంటే మాత్రం జిహ్వ పీకుతుంది. తప్పనిసరిగా మందు పడాలి. అదీ స్నేహితులతో కలసి. ఒక్కడే ఒంటరిగా పుచ్చుకుంటే రుచా? పచా? అసలు మజా ఏముంటుంది అందులో?

పాత మిత్రులంతా ఇప్పుడు నెమ్మదిగా ఇంటికి వస్తున్నారు. కబుర్లతో, జోకులతో, 'ఛీర్సు' తో సాయంత్రాలు కోలాహలంగా గడుస్తున్నాయి మళ్ళీ. అంతులేని చర్చలు! రాజకీయాలూ, వివిధ మత సిద్ధాంతాలు, 'ఇజాలు', వేదాంత రహస్యాలు అన్నీ జోరుగా చర్చించబడుతుంటాయి.

వాగా అనేది లేకుండా ప్రతి రోజూ అతిథి మర్యాదలు చేయాల్సిన స్థితిలో పడింది శారదమ్మ. ఎంత ప్రొద్దుబోతున్నా సమావేశాలు ముగింపునకు రావయ్యె! అంతా వెడితే గాని మేను వాల్చే వీలుండదయ్యె! ఇదంతా శారదమ్మకు మహా చిరాకు. తప్పనిసరి తద్దినం అనుకుని సరిపెట్టుకునేది.





"రోజూ ఇంటినిండా ఈ జనమేమిటి? ఎన్నాళ్ళిలా సాగిస్తారు? ఈ పెద్దతనంలో పెండలాడే ఇంత తిని పడుకునే యోగం లేదా మనకు?" అంది ఒకనాడు శారదమ్మ. "నా స్నేహితులతో సంతోషంగా నేను గడపడం మొదట్నించీ నీకు గిట్టదు. ఆలా అసూయతో కుమలకపోతే చివర్రోజుల్లోనైనా కాస్త ఆనందంగా గడపనివ్వకూడదా?" అంటూ ఇంతెత్తున లేచి ఆమె నోరు మూయించాడు సుందర్రావు.

***. *** ***

ఆరపై .రెండేళ్ళ శారదమ్మకు శక్తి సన్నగిల్లుతూ, ఓపిక తగ్గిపోతూ, పనులంటే భయం పట్టుకుంటోంది. ఇంక తనవల్ల కాదని, ఇంటిపనీ, వంటపనీ చేయగలిగిన ఫుల్ టైమ్ మెయిడ్‌ని కుదుర్చుకుంది. కానీ పనిలో చేరిన మూణ్ణాళ్ళకే మానేసి వెళ్ళిపోయింది. ఎంతో ప్రయత్నించి మరో అమ్మాయిని పెట్టుకుంది. తనూ అంతే! పది రోజుల తర్వాత దుమ్మా కొట్టేసింది. కారణం సుందర్రావు ధాటే! వాళ్ళపై ఆయన జరిపే దాడి!!

ఆయన్లో వయసుతో పోటీ పడుతూ పెరుగుతోంది ర.సి.క.త. ఎంతో చిత్రంగా! మామూలుగా వయసుల్లో వున్న ఆడపిల్లలే పనులకొస్తుంటారు. వాళ్ళు సుందర్రావు కళ్ళకి లేత గులాబీల్లా, తీపి జిలేబీల్లా కనపడుతుంటే ఏం చేసేట్టు? తినేసేటట్టు చూస్తూ, వాళ్ళ అవయవాల్ని ఏదో సాకుతో ముట్టుకోకపోతే నిలవలేకపోతున్నాడు. క్రమంగా

వాళ్ళని కబుర్లలోకి దింపి, తమాషాగా జోకులేస్తూ నవ్విస్తుంటాడు. ఆ నవ్వుల్లో మునిగి అయ్యగారిచ్చే చనువుకు మురిసిపోతూ అమ్మగారి మాట పెడచెవిని పెడుతుంటారు వాళ్ళు. సినిమాకనీ, గాజులకనీ అయ్యగారు అడపాదడపా డబ్బులిస్తోంటే పనులు పక్కనబెట్టి ఆయనతో ఆటలాడక ఏంచేస్తారు?

ఆ స్థితిలో శారదమ్మకి భర్తతో ఘర్షణ పడక ఎలా తప్పుతుంది? పని మనిషి మీద కేకలెయ్యకుండా ఎలా వూరుకుంటుంది? పర్యవసానం – పని మనిషి పువ్వుపళంగా వెళ్ళిపోవడం. శారదమ్మకు చాకిరీ అంతా మళ్ళీ నెత్తిన పడడం.

ఈసారి ఓ పన్నెండేళ్ళ పిల్లని తెచ్చింది. చిన్నపిల్లగాబట్టి గొడవలుండవనుకుని ఇంట్లో పెట్టుకుంది శారదమ్మ. ఈ పనిపిల్ల మల్లమ్మ చురుకైందీ, ఒద్దికయిందీనూ. అమ్మగారు నేర్పిస్తున్న పనన్నీ చకచకా నేర్చేసుకుని ఎంతో ఆసరాగా వుంటోంది.

సుందర్రావు మల్లమ్మను మాటి మాటికీ పిలుస్తూ ఏవేవో పనులు పురమాయించసాగారు. ఆయన చెప్పినట్టుగా రోజూ డ్రాయింగు రూమ్‌లో సోఫాల్నీ, కుర్చీల్నీ శుభ్రంగా దులిపి, చక్కగా సర్దుతోంది. అక్కడికక్కడ పడివున్న పుస్తకాల్నీ, పేపర్లనూ దొంతర్లుగా పెడుతోంది. అయ్యగారికి సిగరెట్లు కొని తెస్తోంది. యాష్ ట్రే శుభ్రం చేసిపెడుతోంది.

"చెప్పీ చెప్పగానే ఎంచక్కా, ఎంత చక చకా పనుల్చేస్తావే మల్లీ!" అంటూ పిర్రల మీద మురిపెంగా చరిచి నవ్వుతుంటాడాయన. అప్పుడే పిల్ల ఎంత ఇబ్బంది పడుతుందో! ఆయన భుజాల్ని తడుముతున్నప్పుడు గొంగళి పురుగు పాకుతున్నట్టు ఎంత అసహ్యం! ఎలాగైనా అమ్మగారికి చెప్పేయాలి. కానీ ఎప్పటికప్పుడు ఏదో భయం, ఏదో బిడియం వెనక్కి లాగుతోంది.

*** *** ***

మధ్యాహ్నం భోజనాలయ్యాక ముందు గదిలో అల్మారాలు తుడిచి కొత్త కాగితాలు వేస్తోంది మల్లమ్మ. సుందర్రావు పిల్లిలా వచ్చి "ఏమే అమ్మాయ్! ఒకటడుగుతా చెబుతావా? నిజం చెప్పాలి మరి. నువ్వు పెద్దమనిషివయి ఎన్నాళ్ళయింది?" అని ప్రశ్నించాడు. పిల్ల సిగ్గుతో ముడుచుకుపోయి, ఏం చెప్పకుండా బిక్కుబిక్కుమంటూ చూసింది. మళ్ళీ మళ్ళీ అదే ప్రశ్న మొదలాయన్నించి! మల్లమ్మ ఎలాగో గొంతు పెగుల్చుకుని "అసలవ్వలేదండయ్యగారూ!" అంది.

"భయం లేదు. నిజం చెప్పు. ఏమీ దాయకు. నిజం చెబితే కొత్త లంగా, ఓణీ చక్కన్ది కొనిస్తాను" అంటూ దగ్గరగా వచ్చి ముద్దు పెట్టుకోబోయాడు. పిల్ల విపరీతంగా బెదిరిపోయి, గదిలోంచి చెంగున బయటపడి వంటింటి వైపు పరుగు పెట్టింది.

ఆరోజు మొదలు అయ్యగారిటు పిలిస్తే అటు వైపుకెళ్ళిపోతోంది. ఆయన పిలుపుల్ని అసలు వినపట్టుగానే నటిస్తోంది.

వేలెడంత ముండ. తనపనలు ఖాతరు చేయడం లేదే! కడుపు మండిపోతున్న సుందర్రావు దాన్ని వంచే అదను కోసం ఎదురు చూస్తూ ఓరోజు సాయంత్రం–

"శారదా దాహంగా వుంది వాటరు బాటిలూ, గ్లాసూ పిల్లతో ఇలా పంపు" అని కేక వేశాడు ముందు గదిలోంచి. ఫ్రిజ్ వాటరుతో బెదురుతూ వచ్చింది మల్లమ్మ. "ఏమే! పిలిస్తే రావడమే లేదేం? అమ్మగార్ని తప్ప మరెవర్నీ లెక్కచేయవా? నీళ్ళు బాగా ఒంటబట్టాయా? ఎంత పొగరే నీకు?" అంటూ చాచి చెంప మీద కొట్టాడు. కోపమింకా తీరక వీపు మీద గుద్దేస్తోంటే మల్లమ్మ కేకలు పెట్టి ఏడుస్తోంది. కునుకు పడుతున్న శారదమ్మకి భళ్ళున మెలకువ వచ్చి ముందు గదిలోకి పరుగున వచ్చి, పిల్లను మొగలాయన్నుంచి ఇవతలకు లాగి వంటింట్లోకి తీసుకొచ్చేసింది. బాగా ఓదార్చి బ్రతిమాలి వేడి వేడి కాఫీ తాగించింది.

తరువాత గుచ్చి గుచ్చి అడిగేసరికి అసలు సంగతి చెప్పింది మల్లమ్మ. "అమ్మా! అయ్యగారంటే నాకెంతో భయం. ఇక్కడుండలేను. ఇప్పుడే మమ్మకాడికి పంపించెయ్యండమ్మా!" అంది వెక్కిళ్ళుపడుతూ పిల్ల.

"పనివాళ్ళు వచ్చినప్పుడు మాన్పించి పంపించేయాలి గాని తిట్టి కొట్టే అధికారమెందుకుంటుంది మనకు?" అని భర్తను నిగ్గదీసిన శారదమ్మకు "అసలు వాళ్ళు నా మాట వినకుండా చేస్తున్నది నువ్వు. నీ మాటే వింటూ, నీ చెప్పుచేతల్లోనే వుండేలా తర్ఫీదిస్తూ, పైగా నీతులు బోధిస్తున్నావా?!" అంటూ అరుస్తూ జవాబిచ్చాడు.

ముసుగులో గుద్దులాటలెందుకిక! అసలు సంగతి అడక్క తప్పదు. "ఈ పిల్ల మన పెద్దమ్మాయి కూతురికన్నా చిన్నది గదా! ఈ పసిదాన్ని ఎందుకూ వేధించడం? అది రజస్వల అయ్యిందో, కాలేదో మీకెందుకు ఆరాలు? ఇప్పటిక్కూడా బుద్ధి పెడదార్లు తొక్కక మానదా? మీ దొంగ చేష్టల్ని కాదన్నదని ఇష్టమొచ్చినట్టు కొట్టేస్తారా?" ఛీత్కరించింది శారదమ్మ.

సంగతి బయటపడడంతో సమర్థించుకునే అవకాశం లేకపోయింది సుందర్రావుకు. దాంతో బూతులు మొదలుపెట్టి "ఏమిటే! ఇష్టమొచ్చినట్టు పేలుతున్నావు? ఇంకోమాట రానీకు. పళ్ళు రాలిపోతాయి ఏమనుకున్నావో!" అంటూ ఎగబడి వస్తున్న ఆ మనిషికి దొరక్కుండా బెడ్‌రూమ్‌లోకి పరుగుపెట్టి తలుపు మూసుకుంది శారదమ్మ.

*** *** ***

మధ్యరాత్రి. ప్రహరీ మూలలో చెట్టుమీద "ఊ..ఊ" అంటూ గుడ్లగూబ గుబులు పుట్టేలా అరుస్తోంది. పెళ్ళయ్యింది మొదలు భర్త పెట్టిన బాధలూ, చేసిన అవమానాలూ గుండెల్ని కెలికేస్తున్నాయి. భరించలేక ఎన్నిసార్లో చనిపోదామనుకుంది. పిల్లలు దిక్కులేనివాళ్ళవుతారని నిగ్రహించుకుంది.

ఈనాటికీ అవే సమస్యలూ – అవే బాధలా? తాళిగట్టిన వాడు తన వాడనుకుంది. ఈ మరెంతమంది స్త్రీలకో అతను 'తనవాడని' తెలుసుకుంది. ఆఫీసు ఎస్టాబ్లిష్‌మెంట్ సూపరింటెండెంటు హోదాతో చాలామంది ప్రియురాళ్ళకు ఉద్యోగాలేయించేశాడు. ఖాళీలు లేకపోయినా, వున్నాయని బొంకి మరికొందర్ని వశపర్చుకునేవాడు. అలా ఉద్యోగాలు పొందలేకపోయిన ఒకరిద్దరు తనదగ్గరికి వచ్చి విలపించినప్పుడు తాను వారికి ధైర్యం చెప్పి ఉపాధి చూపింది.

పేరుకు తగ్గట్టు అతనిది సుందరాకారమే. పైపెచ్చు స్త్రీలనాకర్షించే నేర్పుకూ లోటుండేది గాదు. అతనో కోడె గిత్తయితే తానెప్పుడూ మోస్తూ, కంటూ వుండే యంత్రంగా వుండేది. క్లబ్బుల్లో, మందు పార్టీల్లో మధ్య రాత్రి వరకూ గడిపి వచ్చాక, తన శరీర స్థితితో, ఇష్టా ఇష్టాలతో పని లేకుండా తన అవసరం తీర్చుకునేవాడు.



## పట్లు నేర్చేసుకున్న మయూరీ కాంగో

నిర్మాత షబ్నమ్ కపూర్ తీస్తున్న సినిమాలో అవకాశం ఇప్పించినందుకు గాను డైరెక్టర్ బాబీ ఖాన్‌తో కలసి నానా తిరుగుళ్ళూ తిరిగిన మయూరి కాంగో ఇప్పుడు తీరా ఆ సినిమా ఆగిపోయేసరికి మొఖం చాటేసింది. ఈ కొత్త పిల్ల పిటపిటలాడుతున్న బిగుతైన అందాలన్నీ తన సొంతం అనుకుని తన కెరీర్‌ని అలక్ష్యం చేసుకున్నందుకు బాబీ ఖాన్ ఇప్పుడు బాధపడుతున్నాడు.

పక్కలో బిడ్డకు ఆరునెల్లూ! తనకు మూణ్ణెల్లూ! ఇంక ఫ్యామిలీ ప్లానింగుకూ, ఆపరేషనుకూ ఎక్కడ? నిస్సహాయంగా, ఐదుగుర్ని వెంట వెంటనే ఎందుకు కనాల్సి వచ్చింది తను?

అనేక రాత్రులు అత్యాచారాలతో, అవమానాలతో గడిచేది. దుఃఖం, జాగరణతో గడిచేది. వయసు పొంగు తగ్గాక అతన్లో పెద్దరికమొస్తుందని ఆశిస్తూ వచ్చింది గానీ ఇంకా చిల్లర వేషాలేనయ్యె! మళ్ళీ నేనేనట! నేననుకూలంగా లేకపోవటమేనట! జవసత్వాలుడిగాక, వైరాగ్యభావం రావాలి కానీ, దాంపత్య సుఖమంటూ ఇంకా వెంపర్లాడడం ఎంత హాస్యాస్పదం! ఈ మనిషికేమున్నావనా పాటా? బాధ్యతలా? చింతలా? వేళ ప్రకారం అన్నీ అమర్చిపెడుతోంది తను. ఇంకా తనకిష్టమైనవన్నీ బయట తినివస్తున్నాడు. రాత్రయ్యే సరికల్లా మందు పడాల్సిందే. అసలే ఐడిల్ మ్యాన్స్ మైండు. మదవతి ఎందుకాశించదు? అందుకే నిత్యం తనని సాధించడం, వనపెడుతుండడం.

తను భయపడి చిన్నకొడుకు గదిలో పడుకుంటున్నా పక్క హాలు ఆ చివర్నుంచి ఈ చివర వరకూ, ఈ చివర్నుంచి ఆ చివర వరకూ ఆకలిగొన్న జంతువు లాగా నడిరాత్రి తిరుగుతూనే వుంటాడు.

*** *** ***

కూతుర్ని చూడవచ్చిన మల్లమ్మ తల్లి జరిగింది తెల్సుకుని పిల్లను వెంటనే తీసుకుపోయింది. ఎం.బీ పూర్తవ్వగానే చిన్నకొడుకు ఎం.ఎస్ చేయడానికి వెళ్ళిపోవడంతో శారదమ్మకు ఎంతో పని తగ్గినట్టుగా వుంది. పని మనుషుల వల్ల లేనిపోని గొడవలు ముసలాయనకీ తనకీ. ఎలాగో ఓపిక చేసుకుని నెమ్మదిగా తనే చేసుకోవడం ఉత్తమం. ఇంట్లో పనిమనిషి లేనందుకు సుందర్రావుకు భార్య మీద చాలా గుర్రుగా వుంది. ఏ పనిలోనూ రవ్వంత సాయపడదామని లేకపోగా ఇంటి యజమాని హోదానూ, ఆధిక్యతనూ ఎక్కువగా చూపుతున్నాడీమధ్య.

శారదమ్మ వంట చేస్తున్నప్పుడు పెద్ద పని వున్నట్టు పదిసార్లు వస్తాడు.

"అనపకాయ ముక్కలు అంత పెద్దగా తరుగుతావే?"

"అన్ని ఉల్లిపాయలెందుకు? కూర తియ్యగా వుండదూ?"

"చుట్టమైతే మాత్రం అరడజను పూరీలా పెట్టేది? రెండు తీసెయ్!"

"ఇదిగో చెత్తబుట్టను వంటింట్లో వుంచవద్దని ఎన్నిసార్లు చెప్పాను? వినిపించుకోవేం? మాటంటే బొత్తిగా లెక్కలేదు."

ప్రతిదినం ఈ బాపతు సవాళ్ళు వస్తూనే వుంటాయి ఆయన్నుంచి.

ఇద్దరికీ చెరో మూడున్నర వేలు పెన్షనొస్తుంది.

## ఫ్యామిలీ గర్ల్ దేవయాని

'ప్రేమలేఖ' అనే డబ్బింగ్ చిత్రం ద్వారా తెలుగు ప్రేక్షకులకి పరిచయమైన దేవయాని అనే ముద్దు పువ్వు లాంటి బొద్దు వాళ్ళ హీరోయిన్ తరువాత పవన్ కల్యాణ్‌తో 'సుస్వాగతం', జగపతి బాబుతో 'శ్రీమతీ వెళ్ళొస్తా' లోనూ నటించింది. ఇప్పుడు తాజాగా ముత్యాల సుబ్బయ్య 'మాణిక్యం'లో నటిస్తోంది. తాను మాత్రం .ఎప్పటికీ ఫ్యామిలీ చిత్రాల్లో, ఫ్యామిలి గర్ల్ పాత్రలయితేనే చేస్తానంటోంది!.

ఇళ్ళద్దెలు ఆరువేల పైన వస్తుంది. అద్దె మొత్తం, తన పెన్షను మొత్తం నెల నెలా తన అక్కౌంట్లో భద్రపరుస్తుంటాడు సుందర్రావు. ఇంటి ఖర్చులకీ, వెచ్చాలకీ రూపాయి తీయడు. మరి సాపాటు దానంతటదే ఏర్పాటు కాదుగదా! బియ్యంతో సహా అన్నీ తన పెన్షను నుంచి ఖర్చు పెట్టి పట్టుకొస్తుంది శారదమ్మ.

ఒకసారి సుందర్రావు బంధువుల పెళ్ళికి గుంటూరు వెళ్ళిన సమయంలో ఇంటిపన్ను కట్టమంటూ మునిసిపల్ బిల్లుకలెక్టరొచ్చాడు. ఆరేళ్ళనించీ పన్ను బకాయి పడ్డం వల్ల ఇరవై ఐదు వేలకి పెరిగిందనీ, ఇప్పటికైనా చెల్లించకపోతే ఇంట్లో వస్తువులు జప్తు కాక తప్పదనీ హెచ్చరించి వెళ్ళాడు.

ఊర్నించి భర్త రాగానే పన్ను బిల్లు ఆయన ముందుంచి "అయిన ఆలస్యం చాలు. రేపే వెళ్ళి కట్టవలసిన మొత్తం సాంతం కట్టిరండి. మునిసిపాలిటీ వాళ్ళ చేత సామాన్లు వీథిలో వేయించుకోవడం పరువా మనకి?" అంది శారదమ్మ కటువుగా.

"వాళ్ళ వ్యవహారాలు నాకు తెలియనివా? బెదిరే వాళ్ళుంటే బాగానే బెదిరిస్తారు. మన కాలనీలో పదేళ్ళ నుంచీ పైసా చెల్లించని వాళ్ళు ఎంతమంది వున్నారో చూపించనా? కాస్త చేయి తడిపితే అన్నీ సర్దుకుంటాయి".

ఇంకేం మాట్లాడుతుందామె? ముప్ఫయ్ ఏళ్ళకు పైగా బాధ్యత గల ప్రభుత్వోద్యోగం చేసిన మనిషేనా ఈ మనిషి?

"ఇంతకూ మీ అక్కౌంట్లో డబ్బెంత వున్నట్టు? బొత్తిగా డబ్బుల్లేని వాళ్ళలా పన్ను ఏటేటా చెల్లించకుండా బకాయి పెట్టవలసిన అవసరం ఏమిటి మనకు? అద్దె డబ్బులు క్రమం తప్పకుండా వసూలు చేసుకుంటున్నప్పుడు పన్నులు మాత్రం సక్రమంగా చెల్లించవద్దా?" నిగ్గదీసింది శారదమ్మ.

"మహా చెప్పొచ్చావులే నీతులు. డబ్బేమీ అవలేదు. అంతా భద్రంగానే వుంది. నేనేం నమిలి మింగుతున్నాననుకుంటున్నావా? జమార్చులు ఎప్పటికప్పుడు



నివేదించాలా తమకు?" అని వెటకారంగా అని విసురుగా లేచి వెళ్ళిపోయాడు.

ఏమిటీ దాష్టీకం? పిల్లల్ని బాగా చదివించి, మంచి ఇళ్ళు ఏర్పర్చాలనే పట్టుదలతో ఓ మంచి బట్టయినా కొనుక్కోకుండా ఆదా చేస్తూ వచ్చింది. ఇతను ఎన్నడూ తన జల్సాల్నీ, విలాసాల్నీ తగ్గించుకోలేదు. రాత్రింబవళ్ళూ దగ్గరుండి, కష్టపడి ఇళ్ళు కట్టించిందీ తనే! అద్దెలు మాత్రం చేతబట్టుకుని అకౌంట్లో వేసుకుంటున్నాడు. వాటి గురించి అడిగే హక్కు లేదా? రూపాయి తీయకుండా పెన్షనంతా దాచుకోవడమేమిటని అడక్కూడదా?

*** *** ***

ఇంట్లో ఇద్దరే వుంటూ, మూడో మనిషంటూ లేకపోవడంతో ముసలాయనకు భార్యమీద బాగా పట్టు చిక్కింది. రాత్రిళ్ళు మందు తీసుకోవడం, ఆమెని ఒకే ఇదిగా వేధించడం..చలించని ఆమె తిరస్కారణతో తీవ్రంగా రెచ్చిపోవటం. రానురాను ప్రతి చిన్నదానికీ తప్పబట్టి చేయి చేసుకోవడం మొదలుపెట్టాడు. శారదమ్మ హతాశురాలవుతోంది. ఏ విషయంలోనూ తన మాట చెల్లదు. ఏ నిర్ణయమూ తనతో ఆలోచించి జరగదు. అసలీ ఇంట తన ఉనికికి అర్ధమే లేదు. వండి పెట్టి, సేవలు చేసి బదులుగా తిట్లూ దెబ్బలు పడడమే తన వంతు. మొగుడంటే నిరంకుశుడనా అర్ధం? అలాంటి వాడితో ఎట్లా ఎందాకని బతికేటట్టు? తనకింక ఓపిక లేదు. నెమ్మదిగా దూరంగా జరక్క తప్పదు.

అప్పడప్పుడూ కూతుళ్ళ వద్దకెళ్ళి నాలుగు రోజులు వుండి వస్తోంది శారదమ్మ. భార్య కాలు బయట పెడితే బ్రతకలేదు సుందర్రావు. ఇంట్లో ఆడది లేనప్పుడు బెడ్ కాఫీ ఎవరందిస్తారు? ఇంటి చాకిరీ అంతా ఎవరు చేస్తారు? శారదమ్మ వెళ్ళిన మర్నాటి నించీ కూతుళ్ళకి ఫోన్లమీద ఫోన్లు. ఆ కూతుళ్ళ



క్కూడా బోలెడంత జాలి తండ్రి మీద. ఆయదో అనాథ బాలుడయిపోయినట్టు వెంటనే తల్లి చేత తిరుగు ప్రయాణం కట్టిస్తారు.

కొడుకుల వద్దకెళితేనో! వాళ్ళదగ్గర తన ఇష్టమొచ్చినన్నాళ్ళు వుండే హక్కుంది తనకు! క్షీణిస్తున్న తన ఆరోగ్యం, వాళ్ళు చేయించే వైద్యం వల్ల అక్కడ లభించే విశ్రాంతి వల్ల. చక్కబడిపోతోంది. మనవలూ, మనవరాళ్ళతో వుంటే మనసు సేదదీరుతుంది.

ఆమె లేనప్పుడు నానా యాతనలు పడ్డా ఆమె కంటబడగానే మళ్ళీ రాజుకీవితో పెత్తనం చెలాయించసాగాడు సుందర్రావు. తిట్లూ, సాధింపులూ, దెబ్బలూ...మళ్ళీ మొదలు.

అన్నీ ఓపిగ్గా భరిస్తూ ఏడాది పాటు గడిపింది. ముచ్చటగా కట్టించుకున్న ఇల్లు ఇప్పుడు ఖైదులా వుంది. పిసరంత ప్రేమలేని పరమ శత్రువు లాంటి మగడితో చచ్చేంత దాకా గడపవలసిందేనా? ఇక నుంచీ తను కొడుకుల వద్ద వుండాల్సిందే. ఎవరి దగ్గరుంటే వాళ్ళకి తన పెన్షను మొత్తం ఇచ్చేస్తుంది. వాళ్ళ సంరక్షణలో వుండి వాళ్ళ చేతుల మీదుగానే వెళ్ళిపోతుంది.

అత్తగారు మళ్ళీ రావడం చూసి పెద్ద కోడలు ముఖం ముడుచుకుంది. పిల్లలు కూడా ఇబ్బందిగా ముఖాలు పెట్టారు. ముసలి నాయనమ్మ ఉనికిని భరించేంత అనుబంధం ఆమెతో వాళ్ళకెక్కడుంది!

స్థితీ అంతస్థూ వున్న స్నేహితులూ, అతిథులూ ఎంతోమంది వచ్చిపోతుంటారు ఇంటికి. వాళ్ళ కెన్ని మర్యాదలో! వాళ్ళతో నవ్వుతూ, పేల్తూ గంటలు..పూటలూ గడుపుతూ వుంటుంది కోడలు. అందరూ కలసి షాపింగుకనీ, ఫ్రెండ్స్‌ను కలవడానికి వెడుతుంటారు. కనీసం మర్యాదకైనా చెప్పివెళ్ళదు కోడలు. అత్తగారు ఇక్కడే వుండిపోతుందేమోనన్న భయమూ, ఆందోళనా! కానీ

## విజయశాంతి 'భారత రత్న'

**తాను నటించే సినిమాకి తానే హీరో, హీరోయిన్ అని చెప్ప గలిగే స్థాయికి చేరుకున్న ఏకైక నటి విజయశాంతి 'భారతరత్న' అనే మరో యాక్షన్ ఓరియంటెడ్, ఎమోషనల్ సినిమా చేస్తోంది. రెండు పాత్రలు పోషిస్తోన్న ఈ సినిమా కోసం తాను చాలా జాగ్రత్తలు తీసుకుని కష్టపడి పని చేస్తున్నానంటోంది. దీన్లో తన అభిమానులు కోరుకునే విధంగా మరింత గ్లామరస్‌గా కనిపించడానికి ప్రయత్నిస్తోందట.**

బయటికి ఏమీ అనలేని స్థితి. తనూ, తనపిల్లలూ, భర్త తప్ప మరో ప్రాణి ఇంట్లో లేనట్టే ప్రవర్తిస్తోందామె.

మరుసటి నెలలో చిన్నకొడుకు దగ్గరికెళ్ళింది శారదమ్మ. ఇక్కడా పెద్దకొడుకింట అనుభవమైన పరిస్థితే. ఇరుగు పొరుగులకు గానీ, తన స్నేహితులకు గానీ అత్తగారు కనపడ్డం చిన్నకోడలికి బొత్తిగా ఇష్టం వుండదు. తామంతా మాట్లాడుకుంటుండగా ఆమె కూడా వచ్చి మాటలు కలిపిందంటే నసాళానికంటుతుంది కోపం. ఈవిడ త్వరగా వదిలిపోతే బాగుణ్ను! అనే భావం ముఖంలో ఎప్పుడూ కదలాడుతూనే వుంటుంది.

నెల వెళ్ళి రెండో నెల జరుగుతుండగా చిన్నకొడుకూ, కోడలూ ఆమెనింక ప్రయాణం కట్టించితే మంచిదనుకుని తండ్రి బాగోగుల ప్రస్తావన తెచ్చాడు కొడుకు.

"అమ్మా నువ్వు ఇల్లొదిలి అప్పడే ఆర్నెల్లయింది. అక్కడ నాన్నగారు ఒక్కరే ఎలా వున్నారో! అలనా పాలనా చూసుకుంటూ వుంటే మరికొన్నాళ్ళు బ్రతుకుతారు నాన్న. ఆయన్ని చూడాలని బాగా అనిపిస్తోందమ్మా! రెండు మూడు దినాల్లో ఇద్దరం బయల్దేరి వెడదామా? అన్నాడు.

కోడలు పెనిమిటి మాటలకి సన్న సన్నగా వంత పాడింది. శారదమ్మకు తెలుసు కొడుకు పలికిన వన్నీ భార్య మాటలేనని.

*** *** ***

ఇంటికైతే తిరిగొచ్చింది గానీ అది తనకొక పంజరంలా, ఖైదు కొట్టులా కనిపిస్తోంది శారదమ్మకు. ఊపిరాడనట్టుగా గిజగిజా కొట్టుకున్నట్టుగా వుంటోంది.

చివరగా కూతుళ్ళ పంచనైనా వుందామనే తలంపుతో చిన్నకూతురింటికెళ్ళి "అమ్మా!" ఇంక నాపనైపోయింది. మీ నాన్నగారి సంగతలా వుంచి నాకు నేను వండుకుతినే శక్తి లేదు. ఆ ఇంట్లో వుండి ఏం లాభం? మీ నాన్న తిట్లూ, దెబ్బలూ పడడం తప్ప! నా పెన్షను మొత్తం నీకిస్తాను. నీ పిల్లల్తో పాటు పట్టెడన్నం పెట్టమ్మా! రాత్రులు ఎలాగూ భోజనం చేయను గదా' అంది దీనాతిదీనంగా.

"అమ్మా! ఏం చేయను? మావారి సంగతి నీకు తెలియదు. నా ఇంట్లో మా అమ్మ నాన్నలుండాలి గానీ– మీ అమ్మ వుండడమేమిటి? అని తెగేసి అంటారు. నేను ఉద్యోగం చేసి సంపాదిస్తుంటే అదో దారి. మరి నా ఇష్టమెలా చెల్లుతుంది? డబ్బు తీసుకుని అత్తగార్ని చూస్తావా! అంటూ నీ డబ్బు పుచ్చుకోడానిక్కూడా అంగీకరించడు. పోనీ అక్కయ్య వుంచుకుంటుందేమో అడిగి చూడమ్మా" అంది చిన్న కూతురు.

కూతురి మాటలకు శృతులు తిరిగి పోయాయి శారదమ్మకు. పెద్ద సంతానమున్న పెద్ద కూతురు. భర్త సంపాదన ఊ చాలక కొన్నాళ్ళ నించీ ప్రైవేటు కంపెనీలో పని చేస్తోంది. బాగా ప్రొద్దున్నే డ్యూటీ కెళ్ళాలి. ఆదరా బాదరా ఇంత వండుకుతిని ఇంట్లో అందరూ ఎవరి దారిన వాళ్ళెళ్ళిపోతారు. ఆపైన తనూ వెళ్ళి వాళ్ళ నెత్తినెలా కూర్చోవడం? చిన్న కూతురికి తెలియదా ఇదంతా? అయినా భర్తని కాదని ఏం చేయగలదు తను మాత్రం?

ఎన్నో పగళ్ళు, ఎన్నో రాత్రులూ ఆలోచించి ఒక నిర్ణయానికి వచ్చింది శారదమ్మ.

కొంతకాలం నించీ, మనసున్న మనుషులు కొందరు. వృద్ధుల కోసం ఆశ్రమాలు నడువుతున్నారు. ఇవ్వగలిగిన వాళ్ళ నించి పుచ్చుకుని ఇవ్వలేని పేద, దిక్కులేని వృద్ధులకు భోజన, వైద్య సదుపాయాలన్నీ ఉచితంగా, సేవా దృక్పథంతో సమకూర్చుతున్నారు. తను కూడా అలాంటి ఒక ఆశ్రమంలో చేరి తన పెన్షనంతా సంస్థకిస్తున్నట్టయితే అది కొద్దిమందికైనా ఉపయోగపడుతుంది.

ఒకే స్థితిలో వున్న పదిమంది వృద్ధులు ఒకచోట చేరినప్పుడు ఒకరి ఓదార్పు, ఒకరి ఆసరా మరొకరికి తప్పకుండా వుంటుంది. తుది శ్వాస విడిచే వారి చుట్టూ, ఆదరంగా, ఆత్మీయంగా కమ్ముకుంటారు.

నగరానికి బాగా దూరంగా, ప్రకృతి ఒడిలో ప్రశాంతంగా ఏర్పాటు చేసిన ఒక వృద్ధాశ్రమ కార్య నిర్వాహకవర్గం వారిని కలిసి తన పరిస్థితినంతా విడమర్చి చెప్పి, ఆశ్రమంలో ప్రవేశించడానికి అనుమతి తీసుకుంది శారదమ్మ.

ఈ జన్మకు మరణం ద్వారా శాశ్వత విముక్తి లభించే వరకూ ఆ ఆశ్రమం తనకు భర్త చెర నించీ, ఇంటి దిగ్బంధాన్నించీ విముక్తి కలిగించుతుంది తప్పకుండా.

జీవితపు చివరి మజిలీ ఇది. విశ్రాంతిగా ఎంతో చదవాలి! ఎన్నో తెలుసుకోవాలి.